# మనవే'మన పద్యాలు

**ఆ. వె. చిక్కియున్న వేళ సింహంబునైనను**
**బక్కకుక్క కఱచి బాధపెట్టు**
**బలిమి లేనివేళ పంతంబు చెల్లదు**
**విశ్వదాభిరామ వినురవేమ!**

**అర్థములు :**
పంతంబు = పట్టుదల, పౌరుషము.

**తాత్పర్యము** : ఆనారోగ్యముతో బలహీనముగా ఉన్న మృగరాజునైనను (సింహమునైనను), బక్కగానున్న కుక్క కఱచి బాధపెట్టును. అది లోకము తీరు. కావున ఆర్థికముగా గాని, మరొక విధముగా గాని బలహీనముగా ఉన్నప్పుడు పట్టుదలకి పోయి చేతులు కాల్చుకొనుట తగదు. అది వివేకవంతుల లక్షణము కాదు.

**ఆ. వె. కాగలపనులు గాకెట్లు బోవును**
**కానిపనులు భువిని కానెకావు**
**మహిమ వేరైయుండ మనతోడనున్నదా!**
**విశ్వదాభిరామ వినురవేమ!**

**అర్థములు** : భువిని = భూమిని.
మహిమ = అతీతమైన శక్తి.

**తాత్పర్యము**: కానున్న పని కాకుండా పోదు. కానేరని పని ఎంత ప్రయత్నించినా కాదు. ఈ విశ్వాన్ని నడిపించే అతీతమైన శక్తి ఉండగా, అంతా మన కారణముగానే జరుగుతున్నదని అహంకరించడం అవివేకము. మన కర్తవ్యమును మనము నిర్వర్తించడము వరకే మనము చెయ్యవలసినది. ఫలితం మీద మనకెలాంటి నియంత్రణాలేదు. కావున జయాపజయాలు మన అధీనములు కావు. అలాగని మన కర్తవ్యమును విస్మరించకూడదు. ఫలితమేదైనా యథాతథంగా స్వీకరించాలని దీని అర్థం.

*(ఇందులో కొంత భాగము స్వామి చిదాత్మానందగారి 'వేమన పద్యములు - అంతరార్థము' ప్రవచనములలో ఒంట పట్టించుకున్న సారాంశము. పూజ్య శ్రీ స్వామి చిదాత్మానంద గారికి ధన్యవాదములతో...)*